తిరిగి వచ్చిన కథ

తంబు

కథ తిరిగి వచ్చేస్తే అధైర్యపడకూడదు. "ధైర్యే సాహసే! వెంకటలక్ష్మి" అన్నాడు మా ప్రభాకర్. అందుకని మీరు కూడ నాలాగే ధైర్యవంతు లవ్వా లంటే ఈ కథ చదవండి.

(నిజం చెప్పాలంటే ఇది నా మొదటి కథ !)

* పవిత్ర ప్రేమ

అనగా అనగా ఒక వూరియందు రాముడను ఒక బాలుడు ఉండుచుండెను. అతడు గుణవంతుడు మరియు రూపవంతుడు. అతడు క్రమక్రమముగా యుక్తవయస్కు డయ్యెను. ఒక దినమున రాముడు వీధిలో వెళ్ళుచుండగా ఒక అపురూప సౌందర్యవతిని చూసెను. చూచిన తడవుగా మోహించెను. అంతట అతడు ఆమెను వెంబడించి వారి గృహము తెలుసుకొనెను. ఆమె పేరు సీతాదేవి అనియు, ధనవంతుల కుమార్తె అనియు సమాచారమును సేకరించెను.

రాముడు ఇంటికిపోయి, నిద్రాహారములు మాని ఆమెగురించి ఆలోచించసాగెను. అతని మోహ మంతయును వెల్లడిచేయునటుల ప్రేమలేఖ వ్రాసి, మరునాడు అదేవేళకు వీధిలో ఎదురయి, ఎవరును తనను గమనించకుండునటుల చూసి 'ఆకమ్మను ఆకొమ్మకు' అందజేసెను. ఆమె మొదట అచ్చెరువందినను, అతనిని చూసి సిగ్గుపడి కుంచించుకుపోయి లేఖను గైకొని వేగముగా వెడలిపోయెను. వా రిరువురి మధ్య ప్రేమ దినదిన ప్రవర్ధమానమై చివరికి ఒకరిని వీడి మరియొకరు బ్రతుకలేనంత వరకు వచ్చినది.

క్రమముగా వారి విషయము ఆమె తల్లితండ్రులకు తెలిసి—వారు కలుసుకొనుటకు వీలులేకుండా కట్టుదిట్టములు చేసిరి. రాముడు ప్రాణములకు తెగించి, రహస్యముగా వారి గృహము ప్రవేశించి ఆమెను కలుసుకొనెను. అతడే ఆమె జీవిత సర్వస్వముగా భావించినది, కావున సీతాదేవి అతనితో వచ్చివేసినది. ఇరువురు సుముహూర్తము చూసుకొని గుడిలో సర్వేశ్వరుని సమక్షమున దంపతులైనారు. *

ఇంత రసవత్తరమైన ప్రణయగాథ నిర్దాక్షిణ్యముగా పత్రిక నుంచి నేను పంపిన మర్నాడే తిరిగి వచ్చేసింది. అయినా నేను నిరుత్సాహ పడలేదు. కానీ ఆ కథని ఏంచెయ్యాలో తోచలేదు.

ఇంతలో—మా ఎదురింటాయన కథలు రాస్తా డన్న సంగతి గుర్తుకొచ్చింది. ఆయన అసలు పేరు నాకు గుర్తులేదు. కాని అందరూ ఆయన్ని 'హత్యశ్రీ' అని పిలుస్తారు. అదే ఆయన కలం' పేరు కూడాను. ఆయన్ని చూడగానే చిన్నపిల్లలంతా ఎందుకో జడుసుకుంటారు. కాని నేను మాత్రం ఏమీ భయపడలేదు. పలకరింపుగా చిరునవ్వు నవ్వాను.

ఆయన నన్ను లోపలికి రమ్మని తీసుకువెళ్లారు. ఆ గదిలో బీర్లకి బీర్లు డిటెక్టివ్ నవలలు పడి ఉన్నాయి. అన్నీ ఆయన రాసినవే! అణా లైబ్రరీలో ఎక్కడ చూసినా ఆయన పుస్తకాలే! ప్రజలు ఆయనంటే పడి చస్తారుట! వాళ్లు ఎందుకు చచ్చారో అది హత్యో, ఆత్మహత్యో తెలుసుకో డానికి ఆయన బయల్దేరి, అందంతా మరోక పుస్తకంగా రాసిపడేస్తాడు. అదీ సంగతి.

"ఏమిటిలా వచ్చావ్?" అనడిగారు ఆయన నా కళ్లల్లోకి తిన్నగా చూస్తూ.

నేను ముందు కొంచెం సిగ్గుపడి, తర్వాత చెప్పాను "నే ఓ కథ రాసా" నని.

"వెరీ గుడ్!" అని ఆయన సిగరెట్ కేసి తీసి శుభ్రంగా జేబు రుమాలుతో తుడిచి నాకు ఆఫర్ చేసారు. నేను వద్దంటూనే తీసుకుని, సిగరెట్ వెలిగించి కేక్ప్ తిరిగి ఇచ్చేస్తాను. ఆయన దాన్ని ముట్టుకోకుండా, జాగ్రత్తగా జేబు రుమాలుతో పట్టుకుని, నా వేలి ముద్రలు సంపాదించ గలిగినందుకు సంబరపడిపోయారు.

అదే మంచి సమయ మనుకుని నేను రాసిన (తిరిగి వచ్చిన) కథ చదివి విన్పించాను. అంతావిని—ఆయన "అందుకే తిరిగి వచ్చేసింది" అన్నారు. నేను చెప్పకుండానే అది తిరిగి వచ్చిందని ఆయనకి ఎలా తెలిసింది అని నేను ఆశ్చర్యపోయాను.

దానికి సమాధానంగా "నువ్వా చెప్పాలిటోయ్! చూడూ! ఆ కవరుమీద పోస్టుముద్ర లున్నాయి. తర్కశాస్త్ర దృష్ట్యా పరిస్థితిని పరిశీలిస్తే అది తిరిగివచ్చినదే ఐవుండాలి" అన్నారు "హత్యశ్రీ" గారు.

ఆయన అఖండ మేధాశక్తికి నేను మళ్లీ ఆశ్చర్యపోయాను. వారిచ్చిన సిగరెట్టు చివరి దమ్ము లాగేసి పడేసాను. ఆ సిగరెట్ పీకని ఆయన భద్రంగా కాగితంలో పొట్లంకట్టి జేబులో పెట్టు కున్నారు.

"ఇంతకీ నన్నేం చెయ్యమంటారు?" అనడిగాను కథని చేతిలో పెట్టుకుని.

"నువ్వేం చేసినా కనుక్కోగలను" అన్నా రాయన గంభీరంగా.

"అందుకనే—అసలు మీరు చెప్పినట్టు—హత్య చేసి పట్టుబడకుండా వుండినట్టు—తిరిగిరాని, తిరుగులేని కథని రాసి నేనూ మీలాగే (మీ అంత కాదనుకోండి) గొప్పవాణ్నైపోదామని ఉంది" అని నసిగాను.

"అదీ! అలా దార్లోకి రా! చూడు .... కథలో ముఖ్యంగా ఏదైనా హత్యో, దోపిడియో, దొంగ తనమో, మరేదోతనమో జరగాలి. ఆ నేరం హీరో మీదకి రావాలి. కథ కొత్తగా ఉండాలంటే అతనే డిటెక్టివ్ అయితే బాగుంటుంది. హీరోయిన్ నాచురల్‌గా అతని సెక్రటరీ! .... చివరికి దొంగ దొరుకుతాడు." అని నాకు మంత్రోపదేశం చేసారు.

'హత్యశ్రీ' గారు. ఆయనకి ఆమాంతం సాష్టాంగ నమస్కారం చేసాను. కానీ ఆయన కాలివేళ్ల ముద్రలు తీసుకుంటున్నానేమోనని అనుమానం వచ్చి "వెళ్లిరా" అన్నారు.

వచ్చి, కథ మార్చి రాశాను.

* హత్యాప్రేమ

ఆది అమావాస్య రాత్రి. చిమ్మ చీకటి. అప్పుడే వాన వచ్చి వెలిసింది. అయినా ఆకాశం ఇంకా గర్జి స్తోంది. దానికి శృతి పట్టినట్టు కీచురాళ్లు అరు స్తున్నాయి. దూరంగా ఎక్కడో కుక్క వికృతంగా విలపించింది. హోరుమని వీచే గాలికి రోడ్డుకి అటూ యిటూ ఉన్న పెద్ద చెట్లు పెనుభూతాల్లా ఉగ్రరూత లూగుతున్నాయి.

దూరంగా వస్తూన్న కారు లైట్ల కాంతిలో—అప్పుడే తడిసిన తారు రోడ్డు నల్ల త్రాచులా మెరిసిపోతోంది. కారు ఒకచోట ఆగింది. అందు లోంచి—పొడుగుపాటి ఓవర్‌కోట్, నల్ల టోపీ ధరించిన ఒక వ్యక్తి చేతిలో టార్చిలైట్ సహా యంతో రోడ్డంతా కలియచూసాడు. రోడ్డు మీద ఎవ్వరూ లేరని నిర్ధారణ చేసుకుని — కారు లోంచి ఏదో బరువైనది దింపి రోడ్డు పక్కన పడేసి, కారు స్టార్టు చేసుకుని వెళ్లిపోయాడు.

తెల్లవారేసరికి పోలీసులు 'హత్యానేరం క్రింద 'రావ్' అనబడే ఒక ప్రయివేట్ డిటెక్టివ్‌ని అరెస్టు చేశారు. కానీ అతను జీప్‌లోంచి దూకి పారిపోయాడు.

ఆ మర్నాడు రాత్రి, అదే సమయానికి, అదే రోడ్డుమీద, అదే ప్రదేశంలో—మరో కారాగింది. అందులోంచి ఎవరో నల్ల ముసుగు ధరించిన ఒక వ్యక్తి దిగి, టార్చిలైట్‌తో ఆ ప్రదేశాన్ని పరిశో ధించడం మొదలుపెట్టాడు. అతనికి ఆ ప్రాంతాల్లో ఏదో దొరికింది. దాన్ని అతడు శుభ్రంగా కాగితంలో పొట్లం కట్టుకుని కారెక్కాడు. కారు తారు రోడ్డుమీద పాదరసంలా ప్రవహించి రెండు నిముషాల్లో కనుమరుగైపోయింది..

రావ్—తన అపరాధ పరిశోధనాలయంలో కాగి తపు పొట్లాన్ని విప్పి చూసాడు. అది, ఎవరిదో తెల్ల వెంట్రుక. సుమారు నాలుగు అంగుళాలు ఉంది. సగం నెరిసింది. మిగిలిన సగం ఎర్రగా ఉంది. అదోరకం వాసన కూడా వేస్తోంది. దాన్ని బట్టి ఎవరో నెరిసిన జుట్టుగల వ్యక్తి ఈ హత్య చేసాడని, ఆ హంతకుడు జుట్టు నల్లబడటానికి ఏదో తైలం రాస్తున్నాడని తెలుసుకోడానికి రావ్‌కి ఆట్టేసేపు పట్టలేదు.

ఉత్సాహంగా "జానీ" అని పిల్చాడు తన అంద మైన సెక్రటరీని. కాని, జానకి రాలేదు. ఇంతలో ఎక్కడినుండో ఒక కాగితపు ఉండ వచ్చిపడింది. విప్పి చూసాడు రావ్.

'ఈ నేరం నుంచి తప్పించుకోలేవు. పోలీసులు నువ్వే హత్యచేసా వనుకుంటున్నారు. ఇంకా ఇందులో జోక్యం కలుగజేసుకుంటే నీ ప్రాణానికే కాక, నీ ప్రాణ సమానమైన నీ సెక్రటరీ జానకి ప్రాణా నికి కూడ మోసం వస్తుంది. జాగ్రత్త!'

రావ్ ఈ బెదరింపుకి చిర్నవ్వు నవ్వుకున్నాడు అతను జీవితంలో అటువంటివి చాలా చూసాడు. అందుకే మళ్లీ తన పనిలో నిమగ్నుడై, ఆలో చించడం మొదలుపెట్టాడు—"సగం నెరిసిన జుట్టు ఎవరికి ఉందా?" అని. బీచ్‌లో బటా నీలు అమ్మేవాడికి జుట్టు సగం నెరిసింది. కాని వాడీహత్య చేసి ఉండడు. చెయ్యడానికి బలమైన కారణం, చేసే అవకాశం కూడా లేవు. ఇక పోతే—'రాషిద్' అని తునిలో దొంగ వ్యాపారంచేసే ఒక హొటల్ యజమానికి జుట్టు సగం నెరిసింది. అవును. 'రాషిద్' సంగతి 'రావ్' కి బాగా తెలుసు. అసలు తనకి జానకితో పరిచయం తునిలోనే జరిగింది. అప్పటి కామె ఒక హొటల్లో 'రిసెప్ష నిస్ట్' గా పనిచేస్తూండేది. ఆ హొటల్ యజ మానే రాషిద్. జానకిని ఆ నరకకూపం నుంచి తప్పించి, తనదానిగా చేసుకోడానికి రావ్ చాలా, ధైర్యసాహసాలు ప్రదర్శించవలసి వచ్చింది. అందుకే ఆ ముఠావాళ్లు రావ్ మీద పగ బూనారు. ఈవిధంగా అప్రయత్నంగా అపూర్వ మైన పూర్వగాథ గుర్తుకొచ్చిం దతనికి.

బహుశా ఆ ముఠావాళ్లే కక్ష సాధించడానికి ఏదో హత్యచేసి ఆ నేరం 'రావ్' మీదకి వచ్చే టట్లు తగిన సాక్ష్యాలు కల్పించి ఉంటారు. అంతే! రావ్ వెంటనే తన ఆలోచనలకి స్వస్తిచెప్పి మారు వేషంలో జీప్ వేసుకొని తుని బయల్దేరాడు.

రావ్ ఆ హొటల్ చేరుకునేసరికి సరిగ్గా అర్ధ రాత్రయింది. హొటల్లో భూమిక్రింద కట్ట బడిన గోడౌన్సులోకి ప్రవేశించాడు. అక్కడ ఆ ముఠా నాయకుడు అనుచరులతో తానా హత్య ఎంత సులువుగా, అనాయాసంగా చేసినదీ చెప్తు న్నాడు. ఎదురుగా స్తంభానికి జానకి కట్టబడి ఉంది. రావ్ జేబులో ఉన్న చిన్న టేప్ రికార్డర్ తీసి ఆ సంభాషణ అంతా వాళ్లకి తెలియకుండా రికార్డు చేశాడు.

ఇంతలో రావ్‌ని పట్టుకోడానికి వచ్చిన పోలీ సులు అంతా విని అసలు నేరస్థులని పట్టుకు పోయారు.. రావ్, జానకి హాయిగా పెళ్లి చేసు కుని హనీమూన్‌కి కాశ్మీరు వెళ్లిపోయారు. *

కానీ ఈ కథ కూడా నేను పోస్టుచేసి ఇంటికి వచ్చేసరికి పత్రిక నుంచి తిరిగివచ్చి ఇంట్లో ఉంది నాకు మతి పోయింది. "ఏం చెయ్యాలా?" అని ఆలోచించి మా ఇంటి వెనక ఇంట్లో ఉన్న కలధు రాసే ఆసామీ 'పిరశ్రీ' గారి దగ్గరికి వెళ్లాను.

"మీకు ఇష్టం లేకపోతే ఇంకో హోటలుకుపోయి తినండి అంతే" హోటలు యజమాని కసురుకున్నాడు.

"అడపా తడపా అంతే చేస్తున్నాలెండి" అవతల వ్యక్తి తడుముకోకుండా సమాధానం చెప్పాడు.

మానందం (ఛత్రపూర్)



తిరిగివచ్చిన కథ

నేను వెళ్ళేసరికి ఆయన వారి పెరట్లో వల్లె వేడ్డి కట్టుకుని అనపపాదు దగ్గర కత్తిసాము సాధకం చేస్తున్నారు. నాకేసి తిరిగి నమస్కారం అందుకొని మళ్ళీ సాధకంలో నిమగ్నులైపోయారు. పొట్టిగా, లావుగా, అమాన్దస్తలా ఉంటా రాయను దానికి తోడు ఖుర్రమీసాల వెనకనించి దొంగ బూచాడులా తొంగిచూస్తూంటుంది వారి ముఖం. కంఠంమీద సింధూరం బొట్టు, మెళ్లో అంబ వేయులు బిళ్ళ. అవేకాక దండలకి అవేవో తాయెత్తులు— మొత్తం అన్నీ కలిసి బలే గమ్మత్తుగా కన్పించారు. నేను ఆయన్ని చూస్తూ అలాగే ఉండిపోయానో అరగంటసేపు.

తరవాత ఆయన చమటలు కక్కుకుంటూ వచ్చి గబగబా బాదం పాలు తాగేసారు. కాస్సేపు స్థిమితపడ్డాక "ఏమిటి సంగతి?" అని అడిగారు. "నేను కూడా కథ రాసా" అన్నాను ముక్తసరిగా.

"ఏమిటి, నాకు పోటీ బయల్దేరావా? ఐతే సరే! కాసుకో! బస్తీమే లేక కుస్తీమే సవాల్ !!" అంటూ ఆయన తొడలు బాదుకుంటూ ఒంటి కాలిమీద లేచిపోయారు ఛాలెంజ్ చేస్తూ. నాకు ముందు కొంచెం భయం వేసినా, సర్దుకుని "అది కాదు గురువుగారూ! ఈ కథని మీకు చూపించి మీ సలహాతో మార్పులు చెయ్యాలి" అని అసలు విషయం చెప్పాను.

వెంటనే ఆయన శాంతించారు. "సరే, నేను బస్కీలు తీస్తూంటాను, నువ్వు చదివి వినిపించు" అన్నారు. అని ఆయన బస్కీలు తియ్యడం మొదలు పెట్టారు. నేను రాసిన (తిరిగి వచ్చిన) కథ చదివి వినిపించడం పూర్తయ్యేసరికి ఆయన బోలెడు బస్కీలు తీసారు. తీసి, — కథ చాలా చప్పగా ఉందన్నారు. "వీరరసం లేదు, దొంగలు, హత్యలు, తుపాకీలు వీరరసంలోకి జమరావు" అన్నారు. "అసలు వీరరసం రావాలంటే కథ రాసేముందు కనీసం రెండొందలు గుంజీలైనా తియ్యాలి" అని కూడా అన్నారు 'వీరశ్రీ' గారు.

"ఆహా!" అన్నాను ఆశ్చర్యంతో.

"ఆహా అంటే లాభంలేదు, తియ్య" అన్నారు.

హాస్యం ఆడుతున్నారేమో అనుకుని "పోండి మీరు భలేవారే!" అన్నాను అదోలా.

"అదేం లాభంలేదు. తీస్తావా .... లేకపోతే" అని దగ్గరికి రాబోయారు. వరుసగా పాతిక గుంజీలు కాబోలు తీసేసి చతిగిల పడిపోయాను. "ఇలా ఐతే లాభంలేదు. మంచి కథలు రాయాలంటే తగిన బలం కావాలి. బాదంపాలు తాగు" అని సుమారు ఒక శేరు పాలు ఇచ్చారు. చచ్చినట్లు తాగాను. కొంచెం వికారంగా అన్పించింది. అయినా అది పైకి కన్పించనీయకుండా దాచేసి—వల్లమాలిన ఆనందం పొందినట్లు అభినయించాను.

దాన్తో 'వీరశ్రీ' గారు ప్రసన్నులై కథలో అడుగడుగున వీరరసం పోషించి, దాని పక్కనే శృంగారాన్ని ఎలా పోషించాలో, పెంపొందించాలో తెలియ వేశారు తమ మీసాలు మెలివేస్తూ. దాని ప్రకారం కథని మళ్ళీ మార్చి రాసాను.

*వీర ప్రేమ

వీటిగట్టున వెన్నెల పుచ్చపువ్వులా వెల్లివిరి సింది. అదే వెన్నెల ఏటిలోని నీటిమీద పడి వెండి రేంకుల్లాగ తళుకు తళుకుమని ప్రకాశిస్తోంది. అదే అదే వెన్నెల చింతతోపుకాడ ఉన్న పెద్ద చింత లోంచి దూరడానికి ప్రయత్నించి, చెట్టుకింద వంతా నీడచేసి వదిలింది. ఆ చీకట్లోకి వచ్చి చూసింది. సీతాలు రాములు కోసం.

సీతాలుకి రాములు మావ అంటే పేణం. అడు లేనిదే తను బతుకనేదు. అందుకే అంత రేతిరిలో కూడ ఆడికోసం లగెత్తుకుంటూ అంత దూరం వచ్చింది. తీరా చూస్తే మావ పెద్ద చింతకాడ లేడు. సీతాలు గుండెలు జల్లుమంది. వెనక్కి తిరిగి ఎళ్లిపోవడానికి కూడ ధైర్యం చాలలేదు ఎలాగో గొంతు విప్పి "మావా" అనరిచింది.

చెట్టుమీద ఏదో కదలింది. సీతాలు పై ప్రాణాలు పైనే పోయాయి. పైనుంచి ఏదో దభీమని పడినట్లయింది. "మావోయ్" అని ఒక్క పిచ్చికేక వేసింది సీతాలు. చెట్టుమీంచి దూకిన రాములు "ఏటే అంత భయం. నానేలే" అని భయపడిన సీతాల్ని దగ్గరికి తీసుకున్నాడు. సీతాలు ఇంకా భయంతో వణుకుతూనే ఉంది. ఇంక వణకడానికి వీల్లేకుండా ఇంకా దగ్గరికి తీసుకున్నా కున్నాడు రాములు.

"నువ్వు రాపోతే నాను భయవేసి సచ్చిపోదును మావా" అంది సీతాలు. "ఎల్లెల్లేస్ నాను బతి కుండగా నిన్ను సావనిత్తానా" అన్నాడు రాములు ఆమె కళ్లల్లోకి ఆశగా చూస్తూ.

ఆ చూపులు తట్టుకోలేక పోయింది. సీతాలు. అయినా ఇంకా అలాగే చూస్తున్నాడు రాములు.

"ఏటి మావా ! అలా చూస్తావ్ .... అలా చూసేబదులు నన్ను వంపేకూడదూ" అంది సిగ్గుతో సీతాలు అందమైన పెదాలను అష్ట వంకరలు తిప్పుతూ. రాములు దృషి దొండపళ్ల ల్లాంటి సీతాలు పెదాలు మీదికి పోయింది. గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

ఇంతలో సీతాలు కాలి పనక్కనుంచి ఏదో చరచరా పాకి- వెళ్లిపోయినట్లయింది. "అమ్మో" అనరిచింది సీతాలు ఎగిరి గంతేసి. రాములు వెంటనే వెళ్లి పారిపోతున్న కోడె త్రాచుని ఒడుపుగా తోక పట్టుకుని గిరగిర త్రిప్పి విసిరేశాడు. అది మొండి ధైర్యానికి సీతాలు ఆశ్చర్యపోయి నోరు తెరుచుకుని ఉండిపోయింది. సీతాలు తన పక్క నుంటే ఇంతకంటె సాహసాలు చెయ్యగలడు రాములు అందుకే "నువ్వు నా చెంతనుంటే ఇదో లెక్కాటే !" అన్నాడు రాములు సీతాలు నడుంచుట్టూ చెయ్యి వేసి దగ్గిరగా లాక్కుంటూ.

ఎక్కడో అడుగుల చప్పుడు వినిపించింది. కాస్సేపటికి ఇంకా దగ్గరగా—అడుగుల తాలూకు ఎండిన ఆకులు నలిగిన చప్పుడు వినిపించింది. సీతాలుకి ఏదో అనుమానం వచ్చింది. తను పాలెంలో బయద్దేరి వచ్చేటప్పుడు ఎవరో చూసి వెంబడిచ్చినట్టు అన్పించింది. బహుశా నాయుడు మనుషులే అయివుంటారు. నాయుడు అంటే పాలెంలో అందరికీ హడలు. నాయుడు సీతాలు మీద కన్నేశాడు. కానీ సీతాలు రాములు మావాకే మనసిచ్చింది. ఐతే నాయుడికి మాత్రం సీతాలు మీద మోజు తీరలేదు.

ఇంతలో ఎవరో ఇద్దరు బలమైన మడుసులు రాములుమీద ఇరుసుకు పడ్డారు. నాయుడు వచ్చి సీతాలు చెయ్యి పట్టుకుని ఈడ్చుకుపోతున్నాడు. సీతాలు నిస్సహాయంగా "మావా" అనరిచింది. అంతే ! రాములు చెయ్యి ఏనుగుల బలంతో ఒకణ్ణి ఒక గుద్దు గుద్దాడు. వాడు నేలకి కూలి పోయాడు. వాడి చేతిలో ఉన్న బాణాకర్ర తీసు కుని విజృంభించాడు రాములు. ఒక్క అంగలో సీతాల్ని లాక్కుపోతున్న నాయుడి బుర్రమీద బలంగా బాణాకర్రతో ఒక్క దెబ్బ వేశాడు. నాయుడు బుర్ర పగిలి స్పృహతప్పి పడిపోయాడు. నాయుడి మనుషులు బెదిరిపోయి చెదిరిపోయారు.

గాలివాన వెలిసినట్టయింది. సీతాలు లతలాగ రాముల్ని చుట్టుకుపోయింది. "మావా" అని వెక్కి వెక్కి ఏడిచింది. రాములు గుండెల్లో తల దాచు కుంటూ. "ఊరుకోయే నానుండగా నీకేటి భయం" అన్నాడు రాములు సీతాలు తల నిము రుతూ.

"మావా మనం ఇక్క డుండొద్దు. పట్నం పారిపోదాం" అంది సీతాలు భయంతో.

"ఎల్లెల్లేస్. నువ్వు నాకాడుంటే ఇలాటి నాయుళ్లు వందమంది వచ్చినా ఇంతే" అని వేలని కరుచుకుని పడిపోయివున్న నాయుడికేసి చూస్తూ— —సీతాలు భుజంమీద చెయ్యి వేసుకుని పాలెంకేసి వెళ్లిపోయాడు. *

ఇంత భయానక, వీర, శృంగార రసాలతో కూడిన కథ—తిరిగి పంపడానికి స్టాంపులు జత పర్చకపోయినా తిరిగి వచ్చేసింది. ఆ కథని పట్టు కుని మా పక్కింట్లో ఉన్న 'రక్తశ్రీ' గారి దగ్గ రికి వెళ్లాను. ఆయన అతి వాస్తవిక విప్లవ కవి. పెద్ద ఇల్లు ఉన్నా కూడా పెరట్లో ఒక పాక వేయించుకుని అందులో ఉంటున్నారు. రోజూ కాయకష్టం చెయ్యడం ఆయనకి హాబీ. అంద కోసం గోతులు తవ్వి మళ్లీ పూడ్చేస్తూ ఉంటారు. లేకపోతే ఒక పార పట్టుకుని రోడ్డుకి అటూ యిటూ సైడు కాలువలు తవ్వుతారు. కానీ ఆమధ్య ఎవరో పిలిచి వండిగ మామూలు ఇవ్వా రుట. అందుకని — అప్పట్నుంచీ ఆపని మానేసి గోతులే తవ్వుతున్నారు. నే వెళ్లగానే నన్ను పాక లోకి తీసుకువెళ్లారు.

సంఘంలో పేరుకుపోయిన కుళ్లులా పాకలో నేలమీద దుమ్ము పేరుకుపోయి ఉంది. సంఘంలో పాత దురాచారాలకి మల్లే బోల్డంత బూజు పట్టి ఉంది. ఒక గోడకి ఎర్రరంగు, ఇంకో గోడకి మరో రంగు వేసిడున్నాయి. సంఘంలో బీద— గొప్ప, విద్య—అవిద్య, యజమాని—నౌకరు, నాయకుడు— ప్రజలు లాంటి తారతమ్యాలు జ్ఞాపకం వచ్చాయి అవి చూడగానే. వాటిమధ్య ఆశాజ్యోతుల్లా గోడకి ఒక సుత్తి మరొక కొడ వలి వేళ్లాడుతున్నాయి.

ఆయన కావాలని, చిరిగిపోయిన చొక్కా వేసు కుని, చార్మినార్ సిగరెట్ కాల్చుకుంటూ వచ్చి "ఏమిటిలా వచ్చావ్ ఏమి ఖబురు తెచ్చావ్" అన్నారు అన్నారు.

"ఇదీ ఖథ" అని చెప్పి, చదివి విన్పించాను. ఆయన దీర్ఘంగా ఆలోచించి సిగరెట్ ఒక్క దమ్ములో కాల్చి పారేశారు. "సంఘంలో ఉన్న దుర్మార్గాన్ని కూడా ఇలాగే కాల్చిపారెయ్యాలి" అన్నారు గద్యంలో "అవన" ని ఒప్పుకున్నాను నేను గద్యంలోనే.

"తిండికోసమే చైనావాడికి ఈ తిప్పలు
కావల్సినదల్లా వాడి పూరగాయకు కప్పలు"అన్నారు పద్యంలో.

"అవును మంచివాడు వాడు
వాడూ మనవాడే చైనావాడు" అన్నాన్నేనూ పద్యంలోనే.

"మరయితే ఖద యిలా రాసేవేం ? నీలో సల సల కాగే, బుళక్ బుళక్‌మని పొంగే వేడి రక్తాన్ని శృంగారంతో కలపకు విప్లవంతో మేళవించి లోక కళ్యాణం చెయ్. చెయ్" అని నాకు ఉపదేశించారు.

ఫలితంగా కథ మార్చి మళ్లీ రాసాను.

*విప్లవ ప్రేమ

ప్రపంచంలో జరిగే అన్యాయాలకి సాక్ష్యం

40 వ పేజీ చూడండి



ఒకవేళ వెంట్రుకలు వచ్చినాయనడానికి వీల్లేదండీ

వలకడానికి సూర్యుడు ఆకాశంలోకి నేరుగా వచ్చాడు. అతడు రాకముందే కోళ్ళు లే 'కొక్కొరోకో' అన్నాయి. ఆ తరవాత ఫ్యాక్టరీ సైరన్ విషణ్ణంగా కూసింది.

కూలీలంతా మామూలు తేనెటీగల్లాగ పనిలోకి బయల్దేరారు. రాము అందరిలాగే మామూలు కూలీ. ఫ్యాక్టరీలో పనిచేస్తూ రెక్కల కష్టం

తిరిగిచ్చిన కథ

15 వ పేజీ తరువాయి

మీద బ్రతికే కష్టజీవి. అతని ఆశయాలు, ఆవేశాలు, మునిసిపాలిటీవాళ్లు రోడ్డుపక్క వేసి వదిలేసిన కంకరగుట్టలా చెదిరిపోయినా, సంస్కారం, సహృదయతా,—వేశ్యకి పెద్దమనుషు లిచ్చిన పెద్ద రోగాల్లా నిలిచిపోయాయి.

అతను అన్యాయంగా డబ్బు సంపాదించలేకపోయినా, కష్టాలన్ని ధైర్యంగా ఎదుర్కొని నిలబడే సాహసం సంపాదించాడు. ఇదిగాక పలుగుర్ని ఆకర్షించే రూపం, పలుగురిచేత బొనసిపించుకునే నేర్పు ఉన్నవాడు. మనుష్యు లందరూ ఒకటేనని, అందరిలోనూ 'ఎర్ర' రక్తమే ప్రవహిస్తోందని,

RATNAM'S N-OIL
(పై పూతకు మాత్రమే)
అంగనరముల బలహీనత చెంది, చిన్నదైనచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10/-లు వి. పి. 1-50. కావలసినవారు ఎడ్రెస్సు పంపేది ఇందులో స్పెషల్ రక. అర్జంటు గుణమునకు రూ. 25-00 లు వి. పి. రూ. 2-00.
డాక్టర్ రత్నం సన్స్, Estd 1904)
మలకపేట బిల్డింగ్, ఆజంపూరా మార్కెట్‌వద్ద,
హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

నాకాస్
నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరం లేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సం॥ల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేద ఔషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు.
8 ఔ. రు. 3-75. పోస్టేజి ప్రత్యేకం.
ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2

కాంట్రా సెప్
(గర్భనిరోధిని)
36 మాత్రలు తినిన 6 నెలలు వరకు గర్భము రాదు.
అపాయము లేనిది.
ధర పోస్టేజీతో రూ. 8-60 నపై
మందుల షాపులో అడగండి.
తయారు: రెన్నో లేబరేటరీస్, కలకత్తా-13.
ఏజెంట్లు:
N. గోపాలరావు & కంపెనీ
పార్కు రోడ్డు, విజయవాడ-1.

కే. టి. కృష్ణమూర్తి ఆచార్యరిగారి
"మేల్ మాయిల్ మందు

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించి నంగుంచే విగ్రడు విసుగు పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు
5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.

మర్ఫీ రేడియో



మోడలు టియు 0298
5-వాల్వులు • అల్-వేవ్ • 3-బ్యాండు • ఎసి/డిసి.
మరియు: మోడలు టిబి 0299 4 వాల్వులు • డ్రైబ్యాటరీ
(ధర బ్యాటరీ మినహాయించి)
ధర: అఖిల భారత (మహారాష్ట్ర కాక)
రూ. 220.00 కేవలం ఎక్సైజు డ్యూటీతో కలుపుకొని
సేల్సుటాక్సు తదితర స్థానిక పన్నులు అదనం.

murphy radio
మర్ఫీ రేడియో మీ గృహానికి ఆనందాన్నిస్తుంది!
NAS 33163

పెప్స గొంతు మరియు
గుండె బిళ్ళలను
మీరు
సేవించేయడం
మీ దగ్గు త్వరితంగా పోవును
పెప్సను చప్పరించి, నొప్పిని నివారించే దగ్గును జరుపునట్టి అందలి శమనకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబునుగలిగించే క్రిము లను చంపును. పెప్స రక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.

ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు దగ్గులను త్వరితంగా నివారించును.
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
ఇ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
PPY.55-TM
సోల్ ఏజంట్లు: దాదా & కంపెని,
86, నైనప్పనాయకన్‌వీధి, మద్రాసు-3.

ఆఖరికి నల్లని చంపినా అదే రక్తం వస్తుందని అతని నమ్మకం. అందుకనే అతనే వాళ్ల ఫ్యాక్టరీ కార్మిక సంఘానికి నాయకుడు.

ఇలా ఉండగా—అవసరం తీరాక, అంతవరకూ పెళ్లి చేసుకుంటానన్న అమ్మాయిని "నువ్వెవరు?" అనడిగిన కాలేజీ అబ్బాయిలాగ ఆ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌వాళ్లు—రావలసిన బోనస్ ఇమ్మని అడిగిన కూలీలని 'రిట్రెంచ్‌మెంట్' పేరుతో పనిలోంచి తీసేశారు. ఆ సమస్యని ఎదుర్కోడానికి ఒకటే మార్గం. సమ్మె చేస్తామని నోటీసిచ్చి చూసారు. కాని లాభం లేకపోయింది.

మాటలతో లాభంలేక కూలీలంతా సమ్మె ప్రారంభించారు. సమ్మె ముమ్మరంగా సాగుతోంది. రాము ముందుండి సారథ్యం వహిస్తున్నాడు ఫ్యాక్టరీ యజమాని పెద్ద కారులో వచ్చి కూలీలని చిన్నచూపు చూసి లోపలికి వెళ్లిపోయాడు

దిక్కులేని ముష్టివాళ్ల మీదికి అల్సేషియన్ కుక్కలని వదిలిపెట్టే జమీందారులా—ఫ్యాక్టరీ యజమాని, తాను పేర్చి పిప్పిచెయ్యగా మిగిలిన శల్యాలలాంటి ఆ కార్మికుల మీదికి దున్నపోతుల్లాంటి రౌడీలని ఉసిగొల్పాడు.

రాముకి తలమీద పెద్ద గాయం తగిలి పడిపోగానే—గుంపులో ఒక కొంగ తుపాకీ దెబ్బ తినగానే మిగిలిన కొంగలు పారిపోయినట్టు మిగిలిన కూలీలు చెల్లాచెదురై పోయారు.

రాము మాత్రం దిక్కులేకుండా అక్కడే స్పృహతప్పి పడివున్నాడు. ఇంతలో ఒక చిన్న కారులో యజమాని కూతురు సీతాలక్ష్మి అక్కడకు వచ్చి, జరిగిన దారుణం చూసి, తన తండ్రి చేసిన పనికి చాలా సిగ్గుపడింది. దెబ్బ తగిలి పడివున్న ఉన్న రాము దగ్గరికి వచ్చి సపర్యలు చేసింది. నీళ్లు కలపని పాలులా అరుదైన ఆమె సహృదయానికి జోహార్లర్పించాడు రాము. పబ్లిక్ సెక్టర్లో ఉన్న లాభాలొచ్చే వ్యాపారంలా అంతగంటే అరుదైన అతని సంస్కారానికి అంజలి ఘటించింది సీతాలక్ష్మి. వారిద్దరిమధ్య అనురాగం అంకురించింది. దూరంగా ఉన్న తాడిచెట్టూ పక్కనే ఉన్న ఈతచెట్టూ ప్రకృతికి విరుద్ధంగా కలిసి ఉగ్రరూపులాగాయి. అంతస్థుల భేదా విస్మరించి వారిద్దరూ ఆదర్శప్రాయంగా దంపతులయ్యారు. సన్మార్గుడని సన్మానం చేయించుకోడానికి సారా దుకాణం ఎత్తేసిన అప్పలస్వామిలా ఫ్యాక్టరీ యజమాని మనస్సు మారి మంచివాడయ్యాడు. మరో ప్రపంచంలోలా కూలీలంతా సుఖజీవనం సాగించారు. *

ఇంత విప్లవాత్మకమైన గాథ (గాథ కాదు ఇది—బీద ప్రజల బాధ) నేను నా అడ్రసు రాయక పోయినా తిరిగి వచ్చేసింది. నేనే రాసానని పత్రిక వాళ్లకి ఎలా తెలిసిందో మరి కవరు కూడా చింపి చూడలేదు వాళ్లు.

అయినా నేను నిరుత్సాహ పడలేదు. ఇంతలో మా పక్క వాటాలో ఉన్న 'భారశ్రీ' కి పోటీ కథల్లో ప్రైజు వచ్చిందని తెలిసి ఆయన దగ్గరికి పట్టుకెళ్లాను నా కథని.

నేను వెళ్లేసరికి అతను పడక కుర్చీలో పడుకుని వూహాలోకంలో ఉన్నాడు. ఉన్నట్టుండి అతని కళ్లంట నీళ్లు కారడం ప్రారంభించాయి. భారంగా లేచి కళ్లు తుడుచుకున్నాడు.

"బ్రతుకు ముళ్లబాట .... దేవుడు, అందరూ తనని జ్ఞాపకం ఉంచుకోడానికి అందరికీ రకరకాల కష్టాలు కలిగిస్తూ ఉంటాడు" అన్నాడు భారశ్రీ హృదయ విదారకంగా.

అవుననిపించింది నాకు.

"కష్టంలో ఉన్నవాడికి సానుభూతి చూపించడమే మానవత్వం" అన్నాడు భారశ్రీ భారంగా.

కాబో లనుకున్నాను.

అంతే! ఆయన నా కథ చదవలేదు. 'కథ' అంటే ఎలా ఉండాలో ఆయనే చెప్పడం ప్రారంభించాడు.

"ఒక పాత్రని సృష్టించి, అనేక కష్టాలు కల్పించి—ఆ పాత్రకి పాఠకుల సానుభూతి కలుగ చెయ్యాలి. కథ చివరిదాకా బలమైన సెంటిమెంటు

రావు, లంచ్ టైములో టిఫిన్ కారియర్ తెరిచి, "ఛీ! పెరుగూ అన్నం!" అన్నాడు. మర్నాడూ అలాగే అన్నాడు. మూడవ రోజు బాగా విసుగుగా "మళ్లీ పెరుగూ అన్నమే!" అన్నాడు. నాలుగవనాడు "ఇవాళకూడా.." అంటూవుంటే పక్కనే కూర్చున్న రాజు, "నీ కంత ఇష్టం లేకపోతే మీ ఆవిడతో పెరుగూఅన్నంపెట్టియివ్వద్దను!" అన్నాడు.

"ఆవిడెవరు? నాకు పెళ్ళి కాలేదు. నేనే వంటకూడా," అన్నాడు రావు.

కె. వి. ఎస్. (చీరాల)

ఉండాలి. కథ అంతంలో పాఠకుల సానుభూతిని పొందిన పాత్ర చచ్చిపోవాలి" అని మంత్రోపదేశం చేసాడు.

నేను ఇంటికొచ్చి కథని మార్చి రాసాను.

*భార ప్రేమ

కలెక్టరాఫీసులో లోవర్ డివిజన్ క్లార్కు రామారావు తన పాత సైకిల్ వేసుకుని ఆఫీసు నుంచి ఆరింటికి తిరిగి వస్తున్నాడు ఇంటికి. దారిలో బజార్లో ఆగి తన భార్య సీతకి ఇష్టమైన మల్లెపువ్వులు కొనుక్కుని మళ్లీ సైకిలెక్కాడు. సైకిల్ చక్రం గిరగిర ముందుకు తిరుగుతోంది. రామారావు మనసులో కాలచక్రం వెనక్కి తిరిగింది.

రామారావు పుట్టినప్పుడే తల్లిని పోగొట్టుకున్నాడు. కాని, అందరూ 'పొట్టని పెట్టుకున్నాడం' టారు. మరో ఆర్నెళ్లకి తండ్రి కూడా పోయాడు. అప్పట్నించి రామారావు మేనమామ గారింట్లో పెరిగాడు. మేనమామకి అప్పట్లో పిల్లలు లేరు. కాబట్టి రామారావుకి ఐదేళ్లవాడయ్యేవరకు గారాబంగానే పెరిగాడు.

తరవాత మేనమామకి లేకలేక ఒక కూతురు పుట్టింది. అప్పట్నించి రామారావు నిర్లక్ష్యం చెయ్యబడ్డాడు. సీతని అపురూపంగా పెంచాడు మేనమామ.

రామారావు అదే ఇంట్లో మరో పదేళ్లు దిక్కులేనివాడిలా పెరిగాడు. అదే వయస్సులో రామారావు స్కూలుఫైనల్‌లో ఫస్టుగా వచ్చాడు. కాని మేనమామ పై చదువులు చదివించలేదు. ఏదో గుమాస్తా ఉద్యోగం చూపించి తన దారి తనని చూసుకోమన్నాడు.

మేనమామ ఇంట్లో తనకి స్థానంలేకపోయినా, సీత హృదయంలో రామారావుకే స్థానం ఉంది. సీత బావనే పెళ్లి చేసుకుంటాలనని పట్టు పట్టింది మేనమామ వీల్లేదన్నాడు. సీత సుఖపడాలంటే ఎవరైనా ధనవంతుల అబ్బాయిని పెళ్లిచేసుకోవాలన్నాడు.

అవును. నిజమే. సీత సుఖపడాలి. తను ప్రేమించినవారి సుఖాన్ని కోరినప్పుడే అది నిజమైన ప్రేమ తను సీతని సుఖపెట్టలేకపోవచ్చు అందుకనే రామారావు సీతని మర్చిపోడానికి ప్రయత్నించాడు. కానీ సీత తల్లిదండ్రుల్ని సంఘాన్ని ఎదిరించి వచ్చి రామారావు బావనే శరణు కోరింది.

సీతా రామారావులు ఒక ఇంటివారయ్యారు. రామారావు సీతని సుఖపెట్టడానికి సకల ప్రయత్నాలు ఆరంభించాడు. సాయంత్రం ప్రయివేట్లు చెప్పి కొంత డబ్బు అదనంగా సంపాదిస్తున్నాడు. ప్రయివేట్‌గా బియ్యే ప్యాసయ్యాడు. ప్రమోషన్ కూడా సంపాదించాడు. ఆరోజే ప్రమోషన్ కాగితం వచ్చింది.

ఆరోజు పర్వదినం. సరిగ్గా క్రిందటి సంవత్సరం అదేరోజున సీతని తను వివాహం చేసుకున్నాడు. ఇంటికి వెళ్లగానే ప్రమోషన్ సంగతి చెప్పి ఆమె కిష్టమైన మల్లెపువ్వులు ఇస్తే ఎంత సంతోషిస్తుందో అందుకనే రామారావు సైకిల్ వేగం హెచ్చించాడు.

రామారావు తన ఆనంద తన్మయత్వంనుండి తేరుకునేలోగా ఎదురుగా ఒక లారీ శరవేగంతో వచ్చేసింది. రామారావు పాత సైకిల్ బ్రేక్ పడలేదు. నాటు సారా కైపులో ఉన్న లారీ డ్రైవర్ బ్రేక్ వెయ్యలేదు. పర్యవసానం—రామారావు మరిక లేడు. సీత కుంకుమ చెరగిపోయింది. మల్లెపువ్వులు రామారావుతోపాటే లారీ చక్రాల క్రింద నలిగిపోయాయి. ప్రమోషన్ కాగితం రోడ్డు మీద గాలిలో ఎగిరిపోయింది. *

ఇంత భారమైన ట్రాజెడీ, నేను కవర్‌మీద—నా ఎడ్రసే రాయడం మూలాన నాకే తిరిగి వచ్చేసింది. నామీద నాకే జాలివేసింది.

ఏమైతే అయిందని, ఈ కథలన్నీ కలిపి కథగా పంపిస్తున్నాను.

ఇది తిరిగి పంపిస్తే- ఆత్మహత్య చేసుకుంటానని, నామీద ఒట్టేనని కూడ రాసాను. ఏ కాతుందో మరి!!! ★